**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది:01.10.2018.**

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు శాంతిభద్రలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా మరియు ట్రాఫిక్‌కు ఎటువంటి అవాంతరాలు కలుగకుండా వుండేందుకు ఊరేగింపులు, బహిరంగ సభలు, ధర్నాలు తదితర కార్యక్రమాలు నిర్వహించు సమయంలో ఎటువంటి బాణాసంచా కాల్చడం చేయరాదని హెచ్చరించడం జరిగింది.

కాని ది.30.09.2018వ తేది సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఐ.వి.ప్యాలస్ ఫంక్షన్‌హాలు నందు బి.జె.పి నగర అధ్యక్షులు ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ఎటువంటి భద్రతా ప్రమాణాలను పాటించకుండా ప్రజాశాంతికి భంగం కలిగించేవిధంగా ప్రమాణ స్వీకారం జరుగుతున్న పంక్షన్‌హాలుపైన బాణాసంచా కాల్చడం వలన అక్కడ భోజనాల కొరకు వేసినటువంటి టెంట్ తగలబడటం జరిగింది. అక్కడ ఉన్నవారు వెంటనే అప్రమత్తమై ఎటువంటి ప్రాణాహానీ జరగకుండా మంటలను ఆర్పివేయడం జరిగింది.

ఈ బాణాసంచా ఒక వేళ రోడ్డు మీద వెళ్ళుతున్న పాదచారుల మీద గాని, వాహనాలపైన గాని పడినట్లైతే పెద్ద ప్రమాదం జరిగిఉండేది. ఈ ఉద్దేశ్యంతోనే పోలీస్ వారు జన సంమర్ధం ఉన్న ప్రాంతాలలో బాణాసంచా కాల్చవద్దని పదేపదే హెచ్చరించడం జరుగుతుంది.

పోలీస్‌వారు చెప్పినా వినకుండా నిబంధనలకు విరుద్దంగా నిర్లక్ష్యంగా బాణాసంచా కాల్చి అగ్ని ప్రమాదానికి కారణమైన అడ్డూరి శ్రీరామ్ మరియు మరికొందరిపైన సూర్యారావు పేట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగింది.

కావున ఈ సందర్భంగా మనవి చేయునది ఏమనగా ఊరేగింపులు, సభలు సమావేశాలలో పోలీస్ డిపార్ట్‌మెంట్ నుండి ముందస్తు అనుమతి పొంది దానిలో ఉదహరించిన నియమ నిబంధనల మేరకు నడుచుకొని ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకొనగలరని దీనికి మీరి ప్రవర్తించినట్లయితే బాధ్యుల మీద క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగునని తెలియపర్చటమైనది.

-- xx --